నమస్తే తెలంగాణ
తెలంగాణ జైత్రయాత్ర 2023
హైదరాబాద్ | మంగళవారం 31 అక్టోబర్ 2023 www.ntnews.com

### దటీజ్ తెలంగాణ

75 ఏండ్ల స్వతంత్ర భారతంలో దేశవ్యాప్తంగా పెరిగిన సాగు విస్తీర్ణం 6.7% కాగా, ఏడేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో పెరిగిన సాగు విస్తీర్ణం 76.92%. తెలంగాణ ప్రభుత్వంలాగా సాగుపై కేంద్రప్రభుత్వం దృష్టి సారించినట్లయితే, వచ్చే ఇరవై ఏండ్లకు సరిపడా ధాన్యరాశులను ఒక్క ఏడాదిలోనే పండించే స్థాయికి భారత్ చేరుకునేది.



సంక్షేమం

రాష్ట్రంలోని సాగుభూములన్నింటికీ నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారు. ప్రాజెక్టుకు ముందు 90 టీఎంసీల గోదావరి జలాలను కూడా వాడుకోలేని దుస్థితి. ఇప్పుడు గరిష్ఠంగా 400 టీఎంసీలు వినియోగించుకునే పరిస్థితి వచ్చింది. డిస్కవరీ చానల్.. ఇదో అద్భుత మానవ నిర్మాణమంటూ ప్రశంసించింది.


కాళేశ్వరం ప్రాజెక్టు

ప్రారంభం **2019**

2014లో గరిష్ఠ వాడకం **90 టీఎంసీలు**

2023లో గరిష్ఠ వాడకం **400 టీఎంసీలు**

### సోషల్ యాంగిల్




మత సామరస్యాన్ని కాపాడే కేసీఆర్‌లాంటి దమ్మున్న నాయకుడు తెలంగాణకే కాదు యావత్తు దేశానికి అవసరం

-మిట్ట సైదిరెడ్డి

కేసీఆర్ ఇన్విజిలేటర్ (సీఎం)గా ఉన్నంత వరకు కాంగ్రెస్, బీజేపీ (కాపీక్యాట్స్) బ్యాక్‌లాగ్స్ ఎప్పటికీ క్లియర్ కావు!!

-శ్రీనివాస్‌గౌడ్ కొమిరె



కేసీఆర్ అనే వ్యక్తి తెలంగాణకు ఒక రక్షణ కవచం.
తెలంగాణ వచ్చినంక ఎంత అభివృద్ధి జరిగిందో తెలుసుకుంటే గొప్ప సంతృప్తి దొరుకుతుంది.
మన కోసం.. మన భవిష్యత్తు తరాల కోసం సీఎం కేసీఆర్ పడుతున్న తపన మనకు అర్థమవుతుంది.

-సత్యప్రసాద్ పెద్దపల్లి

# రైతుబంధు.. రాత మార్చింది

- కేసీఆర్ సర్కారు ఊతం.. పండుగలా వ్యవసాయం
- దుబాయ్‌లో ఉద్యోగం వదిలి వచ్చిన యువ రైతు శ్రీకాంత్
- డ్రాగన్ ఫ్రూట్ సాగుతో లాభాల బాట

**పల్లేర్లు తప్ప మరొకటి మొలవని కరువు నేల కనుల విందుగా విలసిల్లుతున్నది. పడావు భూములు పండుగ అవుతున్నాయి. వర్షాధార పత్తి, మొక్కజొన్న, ఓ మూలకింత వరి.. ఇవే గొప్ప పంటలు గతమంతా. వర్తమానం సమస్తం శుభసూచకం. వ్యవసాయంలో విప్లవాత్మక వికాసంమొదలైంది. పుష్కలమైన సంప్రదాయ పంటలే కాదు, పులకింపజేసే పూలు, పండ్ల తోటల కళా తోరణం ఆవిష్కృతమవుతున్నది. పేదల ప్రభుత్వం..రైతుల ఎజెండాకు ప్రభుత్వ సారథి కేసీఆర్ కృషి ఫలితం క్షేత్ర స్థాయిలో సాక్షాత్కారమవుతున్నది.**

సిరిసిల్ల నియోజకవర్గం చిప్పలపల్లికి చెందిన వీరవేని శ్రీకాంత్‌కు పదెకరాల భూమి ఉన్నది. ఎన్ని బోర్లు వేసినా ఫలితం శూన్యం. మరోవైపు కరెంట్ కోతలు, కరువు కోరలు వెరసి గల్ఫ్‌కు రెక్కలు కట్టాయి. నూనుగు మీసాల ప్రాయంలోనే బతుకు దెరువు లెంకు కొంటూ చిప్పలపల్లి టు దుబాయ్‌కి ఖండాలు దాటాడు శ్రీకాంత్. ఎడారి దేశంలో 2005 నుంచి 2011 వరకు డ్రైవింగ్‌లో కుదిరాడు. ఆరేండ్లకు తిరిగి ఊరొచ్చినా సాగు అనుకూలత కానరాక వచ్చిన తొవ్వలోనే తిరిగి వెళ్లాడు. మరో ఐదేండ్లు అక్కడే డ్రైవర్‌గా చేశాడు. మామూలుగా అయితే విదేశాలకు వెళ్లిన వాళ్లెవరైనా నాలుగు రాళ్లు పోగేసుకొని ఇల్లు చేరుతారు. పాపం శ్రీకాంత్ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పైసాపైసా కూడబెట్టిన రెక్కల కష్టం రూ.18 లక్షలు అక్కడ ఆర్థిక లావాదేవీల్లో మోసపోయి కోల్పోయాడు. అతడు 2016లో తిరిగి మాతృభూమికి వచ్చేసరికి తెలంగాణలో పరాయి పాలన అంతమైంది. సీఎం కేసీఆర్ సర్కారు ఎవుసానికి పెద్ద ఎత్తున మద్దతుగా నిలుస్తున్న తొలి రోజులు కావడం, గల్ఫ్‌లో ఉన్నప్పుడే పండ్ల తోటల పెంపకం గురించి దోస్తులతో చర్చించడం, ముఖ్యంగా డ్రాగన్ ఫ్రూట్ సాగు ఆసక్తి రేపడం శ్రీకాంత్ జీవితాన్ని మలుపు తిప్పింది. చిప్పలపల్లికి ఉత్తచేతులతో చేరిన కొద్దికాలానికే కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు, ఉచిత విద్యుత్ వంటి రైతాంగ పథకాలు భవిష్యత్తుపై ఆశలు పెంచాయి. ఉపాధి జీవితాన్ని కొత్తగా జీరో నుంచి మొదలుపెట్టాడు. రైతుబంధు సొమ్మును ఒడుపుగా కాపాడుకొని సేద్యానికి పెట్టుబడిగా వినియోగించుకుని అద్భుతమైన పథకానికి సార్థకత చేకూర్చాడు. మరోవైపు మల్లన్నసాగర్ నీటితో చుట్టుముట్టు చెరువులు, కుంటలను నడినెత్తి ఎండల్లోనూ నింపడంతో భూగర్భజలాలు ఊపిరి అందుకున్నాయి. ఊహించని రీతిలో పడావు పడిన బోరు బావిలో నీరు ఉబికి రావడంతో యువ రైతు కుటుంబం ఆనందంతో ఉబ్బి తబ్బిబయ్యింది.



గంభీరావుపేట అంగడిలో డ్రాగన్ ఫ్రూట్ విక్రయిస్తున్న రైతు శ్రీకాంత్ తండ్రి బాలయ్య

ఈ క్రమంలో దుబాయిలో బీజం పడిన డ్రాగన్ ఫ్రూట్‌ను అర బిగడు (అర ఎకరం) పరిమిత విస్తీర్ణంలో గత ఫిబ్రవరిలో పంట వేశారు తండ్రీకొడుకులు బాలయ్య, శ్రీకాంత్. ఏపీ నుంచి 3 వేల తైవాన్ పింక్ రకం తెచ్చి నాటి పంటసాగులో జాగ్రత్తలు తీసుకున్నారు. పకడ్బందీ డ్రిప్ సిస్టం ఏర్పాటు చేశారు. ఇప్పుడిప్పుడే డ్రాగన్ ఫ్రూట్ పంట చేతికొస్తున్నది. ఒక్కసారి పెట్టుబడి రూ.4 లక్షలు పెడితే ఇప్పుడు రూ. వేలల్లో ఆదాయం షురువైంది. మరోవైపు ఎకరం బావులో 'తెలంగాణ యాపిల్'గా పిలుచుకునే గంగరేనిపండు తోట ఎదుగు దశలో ఉన్నది. సిరిసిల్ల నియోజకవర్గంలోని అంగళ్లలో తండ్రీ కొడుకులు బాలయ్య, శ్రీకాంత్‌లు డ్రాగన్ ఫ్రూట్‌ను అమ్ముతుండడం తోటి రైతులను విశేషంగా ఆకర్షిస్తున్నది. ఊరి రైతులు, ఇరుగు పొరుగు గ్రామాల కర్షకులు పంట సంగతులను శ్రీకాంత్‌ను అడిగి తెలుసుకుంటున్నారు.

**సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు వ్యవసాయరంగానికి వెన్నెముకగా నిలుస్తుందనడానికి శ్రీకాంత్ సూపర్ విజయం ఒక నిదర్శనమని సిరిసిల్ల ప్రాంత రైతు నాయకుడు గాడిచెర్ల దేవయ్య అన్నారు. తండ్రీకొడుకుల సేద్యానికి రైతుబంధు, ఉచిత కరెంటు, భూగర్భ జలాలు వంటి బీఆర్ఎస్ సర్కారు ప్రయత్నాలు ఊతమయ్యాయని పేర్కొన్నారు.**



డ్రాగన్ ఫ్రూట్ తోటలో వ్యవసాయ అధికారితో రైతు శ్రీకాంత్

## ఇంటింటికీ ఆసరా..అసహాయులకు భరోసా

బిడ్డకు తల్లిదండ్రులు ఆసరా! కుటుంబానికి ఇంటి యజమాని భరోసా! తెలంగాణలోని నిరుపేదలకు కేసీఆర్ పదింతల అండ. ముసలవ్వలు, బీడీలు చుట్టే ఆడపడుచులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేతన్నలు, గీత కార్మికులకు అందరికీ బీఆర్ఎస్ ప్రభుత్వమంటే భరోసా.

**2014కు ముందు..**

| వృద్ధాప్య పింఛన్ | వితంతు పింఛన్ | దివ్యాంగ పింఛన్ |
|---|---|---|
| 200 | 200 | 500 |

మొత్తం పింఛన్ల సంఖ్య **27,66,957**

పింఛన్ల కోసం నెలవారీగా చేసిన ఖర్చు **65.85 కోట్లు**

**2014తర్వాత ..**

| వృద్ధాప్య పింఛన్ | వితంతు, ఒంటరి మహిళలకు | చేనేత కార్మికులకు |
|---|---|---|
| 2,016 | 2,016 | 2,016 |

| బీడీ కార్మికులు, టేకేదార్లకు | గీత కార్మికులకు |
|---|---|
| 2,016 | 2,016 |

మొత్తం పింఛన్ల సంఖ్య **43,81,338**

పింఛన్ల కోసం నెలవారీగా చేసిన ఖర్చు **976.42 కోట్లు**

దివ్యాంగ పింఛన్ ₹4,016

ఎయిడ్స్, బోదకాలు బాధితులకు 2,016
డయాలసిస్ బాధితులకు పింఛన్ 2,016



**ఇతర రాష్ట్రాల్లో పింఛన్..**

| | కర్ణాటక (కాంగ్రెస్) | మధ్యప్రదేశ్ (బీజేపీ) | యూపీ (బీజేపీ) |
|---|---|---|---|
| వృద్ధాప్య పింఛన్ | 600 - 1200 | 300 - 500 | 500 |
| దివ్యాంగులు | 600 - 1600 | 600 - 1600 | 1000 |
| వితంతువులు | 800 | 800 | 1000 |

ఆసరా కింద తెలంగాణ ప్రభుత్వం 2023వరకు అందించిన ఆర్థిక భరోసా రూ.**58,696.25** కోట్లు

దివ్యాంగులకు పెంచిన ఆసరాతో వార్షికంగా ఆసరా కింద ఇచ్చే పెన్షన్ మొత్తం **11,712.24** కోట్లు

వచ్చే టర్మ్‌లో దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలు చేస్తామని, ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంచుతామని బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చింది.

# సకల జనుల సంక్షేమ పాలన

*స్వరాష్ట్ర ఆకాంక్షలు ఫలించి సంక్షేమ తెలంగాణ నేడు దేశానికే ఆదర్శంగా నిలిచింది! సబ్బండ వర్గాలకూ జీవన భద్రత కల్పించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం పేదల జీవితాలకు 'ఆసరా' అయింది. తొమ్మిదేండ్ల పాలనలో సంక్షేమానికి పెద్ద పీట వేసి సకల జనుల భవితవ్యానికి భరోసానిస్తున్నది కేసీఆర్ సర్కార్.*



ప్రజాక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. ఆ లక్ష్యాన్ని చేరడం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణను సంక్షేమ స్వర్ణయుగంలోకి నడిపించింది బీఆర్ఎస్ సర్కారు. పదేండ్ల పాలనలో సుమారు రూ. 5 లక్షల కోట్ల నిధులతో ప్రజా సంక్షేమ పథకాలను బాధ్యతగా అమలు చేసింది. ఏటా రూ. 50 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను కేటాయించి దేశ సంక్షేమ రంగ చరిత్రలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపింది. నిరుపేద కుటుంబాల్లోని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బోదకాలు బాధితులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, వృద్ధ కళాకారులు, డయాలసిస్ పేషెంట్లకు ఆసరా పింఛన్లు భరోసా నిచ్చాయి. గీత, చేనేత, బీడీ కార్మికులకు భృతి చెల్లిస్తూ ఆయా వృత్తుల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడింది.

**దళిత బంధు కేసీఆర్**

**దళితుల అభ్యున్నతి కోసం కేసీఆర్ ప్రభుత్వం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. దళితులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు మొదలుపెట్టిన ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 1,60,914 మందికి సుమారు రూ.16,914 కోట్లను సబ్సిడీ రూపంలో సహాయం చేసి, ప్రోత్సహించింది.**

**కుల వృత్తుల సంక్షేమం**

వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతి కులానికీ ప్రత్యక్ష ప్రయోజనాలను చేకూర్చేలా ప్రవేశపెట్టిన పథకాలతో బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. కుల వృత్తులను బలోపేతం చేసేందుకు అమలు చేస్తున్న

## సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ స్వర్ణయుగం

పథకాలతో నేడు పల్లెలు స్వయం సమృద్ధి సాధిస్తున్నాయి. జూలై 2022 నాటికి రాష్ట్రంలో 3.94 లక్షల యూనిట్ల గొర్రెలను పంపిణీ చేసింది.

**తండాల్లో స్వయం పాలన**

లంబాడీలు 'మా తండాలో మా రాజ్యం' కావాలని ఎన్నో ఏండ్ల నుంచి కలలు కంటున్నారు. వారి కలలను కేసీఆర్ ప్రభుత్వం సాకారం చేసింది. 500 జనాభాకు మించిన 2,471 లంబాడీ తండాలు, ఆదివాసీ గూడేలను గ్రామ పంచాయతీలుగా మార్చింది. స్థానిక పాలనలో సర్పంచులు, వార్డు మెంబర్లుగా అధికారంలో భాగస్వాములయ్యేలా చేసింది.

**సర్వ'జన హితం'**

మైనారిటీ బాలుర కోసం 107, బాలికల కోసం 97 ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూళ్లను నెలకొల్పింది. ఇమామ్‌లు, మౌజన్లకు నెలకు రూ.5 వేల చొప్పున మొత్తం 10 వేల మందికి జీవన భృతిని అందజేస్తున్నది. అగ్రవర్ణాల పేదలకు కూడా ప్రభుత్వం అండగా నిలుస్తున్నది. నిరుపేద బ్రాహ్మణులను ధూపదీప నైవేద్య పథకం ద్వారా ఆదుకుంటున్నది.

... భరద్వాజ

## 5 నిమిషాల్లో.. 2.6 కిలోమీటర్లు



*దేశంలోనే అతిపెద్ద స్టీల్‌బ్రిడ్జిని బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్మించింది. వీఎస్టీ నుంచి ఇందిరాపార్కు వరకు రూ. 450 కోట్లతో 2.6 కి.మీటర్ల దూరం నాలుగు లేన్ల వెడల్పుతో ఈ వంతెనను ఏర్పాటు చేసింది. దివంగత హోం శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి ఫ్లైఓవర్‌గా దీనికి పేరు పెట్టారు. ఇటు రాంనగర్, విద్యానగర్, ఓయూ, ముషీరాబాద్, నల్లకుంట, ఆర్టీసీ క్రాస్‌రోడ్డు నుంచి అటు లోయర్ ట్యాంకు బండ్, దోమలగూడ, అశోక్‌నగర్, చిక్కడపల్లి రాకపోకలు సాగించే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది. గతంలో అర్ధగంట సమయం పట్టేదని ఇప్పుడు ఐదు నిమిషాల్లో ఈ చివరి నుంచి ఆ చివరకు చేరుకుంటున్నామని నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.*

# ఉప్పొంగి వచ్చిన గోదావరి

'జనగామ ప్రాంతం ఒకప్పుడు కరువు నేల. నెర్రెలు బారిన భూముల్లో గరిక మొలవని దైన్యం. డొక్కలెండిన జీవులు.. గుక్కెడు నీళ్ల కోసం కొట్లాడుకున్నయ్. పక్షులు గూడొదిలి వెళ్లినట్టే మనుషులూ వలసపోయేటోళ్లు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టారు. ఆ పనులన్నీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేస్తూ జనగామను ప్రగతి పథంవైపు నడిపించారు.

▪ ఏరియల్ వ్యూ: జనగామ



- జనగామలో సకల జనుల సంక్షేమం
- సబ్ స్టేషన్ల నిర్మాణంతో కరెంట్ ఫుల్
- ఏరియా దవాఖాన జిల్లా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్
- మినీట్యాంక్‌బండ్‌గా బతుకమ్మ కుంట
- 'పల్లా'కే పట్టం కట్టేందుకు సిద్ధమైన ప్రజలు

**తొమ్మిదేండ్ల** తర్వాత ఇప్పుడు ఎటుచూసినా ఆకుపచ్చని ఆవరణమే.. గుండెల నిండా సంబురమే.. గోదారమ్మ ఊరు పొత్తులసద్దిగా మారిన చిత్రం.. దేవాదుల రూపంలో సరికొత్త దారి దీపం పట్టి ఆహ్వానిస్తున్నది. రైతు మోమున చిరునవ్వు కాంతులీనుతున్నది. దశాబ్దాల క్రితం ఉపాధి కోసం ఊరు విడిచిన వాళ్లు తిరిగి తమతమ సొంతూళ్లకు సంబురంగా పయనం అయ్యేలా మారిన జీవనచిత్రం సరికొత్తగా ఆవిష్కృతమవుతున్నది.

ముత్తిరెడ్డి నేతృత్వంలో మురిసిన జనగామ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తున్నది. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ప్రజా సంక్షేమం కోసం మరిన్ని పథకాలు తీసుకువచ్చి అమలు చేస్తారనే నమ్మకం ఉన్న ప్రజలు బీఆర్ఎస్‌కు జైకొట్టనున్నారు.

**అభివృద్ధి వైపు అడుగులు**

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గం ప్రగతిపథాన దూసుకుపోతున్నది. ఎన్నోఏండ్ల ఈప్రాంత ప్రజల చిరకాల కోరికైన జనగామ జిల్లా ఆవిర్భవించింది. సమీకృత కలెక్టరేట్‌ను నిర్మించారు. మెడికల్ కాలేజీని మంజూరు చేశారు. ఏరియా దవాఖాన జిల్లా జనరల్ ఆసుపత్రిగా మారింది. మాతాశిశు సంరక్షణ కేంద్రం ద్వారా కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందిస్తున్నారు. మేజర్ గ్రామపంచాయతీలను మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేశారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు.. నేడు అద్దంలా మెరుస్తున్నాయి. బతుకమ్మకుంట మినీ ట్యాంక్ బండ్ జనగామకు మణిహారంగా మారింది. మినీ స్టేడియం, ఇండోర్ స్టేడియం క్రీడాకారులకు ఉపయోగపడుతున్నాయి. రూ.19 కోట్లతో చేర్యాల మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.



సీఎం కేసీఆర్ ప్రభుత్వం జనగామ సమీపంలోని చంపక్ హిల్స్‌పై రూ.400 కోట్లతో 400/220 కేవీ సబ్ స్టేషన్‌ను నిర్మించారు. బచ్చన్నపేట మండలం నారాయణపూర్‌లో 10 వేల కేవీఏ 132/33 కేవీ సబ్‌స్టేషన్, నర్మెట మండలం హన్మంతాపూర్‌లో 5 వేల కేవీఏ సబ్ స్టేషన్లను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించారు.

వ్యవసాయం పండుగలా సాగుతున్నది. వందలాది చెరువులను పునరుద్ధరించారు. భూగర్భ జలాలు పెరిగాయి. పంటల దిగుబడి కూడా పెరిగింది. రైతుల అవసరాల కోసం జిల్లాలో 22 రైతువేదికలు, 570 ధాన్యం కల్లాలను నిర్మించారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు 43 ట్రాక్టర్లు, 4 వరికోత యంత్రాలు, 24 రొటోవేటర్ అందజేశారు. మత్స్యశాఖ ద్వారా పంపిణీ చేసిన ఉచిత చేపపిల్లలు కాసులు కురిపిస్తున్నాయి. 10 దేవాదుల రిజర్వాయర్లు, చెరువుల్లో నూరుశాతం సబ్సిడీపై చేపపిల్లలను పోసిన ప్రభుత్వం మత్స్యకార్మికులకు ఉపాధి కల్పిస్తున్నది. గొర్రెల పెంపకం పథకంలో 6,180 కుటుంబాలకు లబ్ధిచేకూరుతున్నది. 85 మంది లబ్ధిదారులకు దళితబంధు యూనిట్లను అందజేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద 2,699 మంది పేదింటి ఆడబిడ్డలకు రూ.21.23 కోట్లు అందజేశారు.

డబుల్ బెడ్ రూం ఇండ్ల పథకంలో ఇప్పటి వరకు 1234 ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లెప్రగతి కార్యక్రమంతో గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారాయి. పచ్చదనం, పరిశుభ్రత, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు నిర్మించారు. మిషన్ భగీరథ పథకం ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరును అందిస్తున్నది. కంటి వెలుగు ద్వారా 13,570 మందికి అద్దాలు పంపిణీ చేశారు. 39,893 మందికి ఆసరా పింఛన్లు అందజేస్తున్నారు.